


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 532 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 24- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/




## దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు

# ఏం సంబంధం

### -బండి సంజయ్

కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ' కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు.




## శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష

భద్రాచలం : దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు..



# మహిళలకే వ్యవసాయ యాంత్రీకరణ

పెద్దపల్లి వ్యవసాయ రంగంలో యేటా చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా సాగులో ఆధునిక పని ముట్లను వినియోగిస్తున్నారు. వీటిని సబ్సిడీపై అందించే వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎనిమిదేళ్ల తర్వాత ప్రారంభానికి నోచుకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం 24కోట్ల 90లక్షల రూపాయల సబ్సిడీని రైతులకు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తు న్నది. రాష్ట్ర వ్యాప్తంగా 10,812 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీ సొమ్మును అందజేయనున్నారు. ఈసారి మహిళలకే వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు ఇవ్వా లని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా కేటా యింపులు కూడా చేశారు.వ్యవసాయ రంగంలోనూ యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. వరి నాటు వేసే యంత్రం, వరి కోత మిషన్, మొక్కజొన్న పంటను కోయడం, కంకులు పట్టడం ఇలా పలు రకరకాల యంత్రాలు విని యోగంలోకి వస్తున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్నాయి.

# కేటీఆర్ కాన్వాయ్‌లో అపశ్రుతి

కరీంనగర్, మార్చి 23: కరీంనగర పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్ పద్మజా కాలు విరిగింది. దీంతో పార్టీ శ్రేణులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరా తీశారు. మహిళా కానిస్టేబుల్ పద్మజకు వెంటనే వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనకబాటు చెందిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఉచిత పథకాల పేరుతో హామీలు ఇచ్చి.






## సైకో వీరంగం

# చిన్నారి బలి

మేడ్చల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ సైకో వీరాంగం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్నవారిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. సైకో దాడిలో గాయపడిన ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. సైకో చేసిన రాళ్ల దాడిలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన గ్రేటర్ హైదరాబాద్ పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.



# సైకిల్ పై కలెక్టర్ స్వారీ బస్టాండ్ ఆకస్మిక తనిఖీ

మెదక్ ప్రతినిధి, ఆంధ్రప్రభ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఉదయం సైక్లింగ్ చేస్తూ ఇరవై కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఆర్టీసి బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పరిస్థితుల పై ఆరా తీసి ఆర్టీసి బస్సులో తిరుగు ప్రయాణమై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

**-నేడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కిన రోజు**

**-1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం**

**-ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు**

**-వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ**



# పోరాటయోధుల ఆత్మీయ కలయిక.



విజయవాడ : ఒకరు తన సామాజిక వర్గం రిజర్వేషన్ల కోసం దశాబ్దాలు తరబడి పోరాటం చేస్తుంటే మరొకరు రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల కన్నీటిని తుడిచేందుకు ఆరోపణలు, అపవాదులు, కేసులు ఎదుర్కొన్న వ్యక్తి. ఇద్దరి కలలు సాకారమైన రోజున ఆత్మీయంగా కలుసుకుంటూ భావోద్వేగా పలకరింపులు చేసుకున్నారు.

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు ఏం సంబంధం బండి సంజయ్

కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ' కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు'స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఢిల్లీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగలు మొత్తం ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు.

### తపస్ సంఘం దే భవిష్యత్

తపస్ ఉపాధ్యాయ సంఘం గురించి బండి మాట్లాడుతూ, %ూ% టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా%ూ%. మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టికెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే%ూ% ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నది. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేడు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు.కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది%ూ% నిత్యం మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్ మెంట్ బెన్ ఫిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని




చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా.టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే%ూ% సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది.మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే%ూ% కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి. ఎంతకాలం బతికామన్నది కాదు.. బతికి ఉన్నంత కాలం జీవితమంతా స్ఫూర్తిదాయకంగా ఉండేలా పోరాడాలి. హీరోలెక్క బతకాలే తప్ప జీరో కావొద్దు.317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది.ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంది? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి అని అన్నారు బండి సంజయ.

# శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి సమీక్ష

భద్రాచలం : దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు.

అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ%ూ% తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని పొంగులేటి తెలిపారు. .

వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకే వ్యవసాయ యాంత్రీకరణ

పెద్దపల్లి వ్యవసాయ రంగంలో యేటా చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా సాగులో ఆధునిక పని ముట్లను వినియోగిస్తున్నారు. వీటిని సబ్సిడీపై అందించే వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎనిమిదేళ్ల తర్వాత ప్రారంభానికి నోచుకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం 24కోట్ల 90లక్షల రూపాయల సబ్సిడీని రైతులకు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తు న్నది. రాష్ట్ర వ్యాప్తంగా 10,812 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీ సొమ్మును అందజేయనున్నారు. ఈసారి మహిళలకే వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు ఇవ్వా లని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా కేటా యింపులు కూడా చేశారు.వ్యవసాయ రంగంలోనూ యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. వరి నాటు వేసే యంత్రం, వరి కోత మిషన్, మొక్కజొన్న పంటను కోయడం, కంకులు పట్టడం ఇలా పలు రకరకాల యంత్రాలు విని యోగంలోకి వస్తున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా వివిధ రకాల యంత్రాలు, పనిముట్లపై 40 నుంచి 70 శాతం వరకు సబ్సిడీ ఇస్తోంది. ఈ పథ కానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే అమలు చేస్తోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని కొనసాగించింది. అన్ని రకాల పనిముట్లకు బదులు ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు ఇచ్చేందుకు ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీలకు 80 శాతం సబ్సిడీపై, ఇతరు లకు 50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లను అందజేశారు. ఈ పథకం ద్వారా అధికంగా పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చడంతో విమర్శలు వెల్లువెత్తాయి. అర్హులు కాని వారికి కూడా సబ్సిడీపై ట్రాక్టర్లను అందజేశారు. ఈ పథకంలో గులాబీ నేతల జోక్యం పెరగడంతో అర్హులైన లబ్ధిదారులకు ట్రాక్టర్లు అందకుండా పోయాయి. రైతుల్లో ప్రభుత్వ తీరుపై వ్యతిరేకత పెరిగింది. పరిస్థితి గమ నించిన ప్రభుత్వం 2017-18 వరకే వ్యవసాయ యాంత్రీ కరణ పథకాన్ని కొనసాగించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో రెండోసారి గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అటకెక్కించింది. కనీసం కేంద్ర ప్రభుత్వం ఆర్కేవీవై ద్వారా కేటాయించిన నిధులను సైతం సద్వినియోగం చేసుకోలేక పోయింది. 2018 యాసింగి సీజన్ నుంచి రైతుబంధు పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చింది. వ్యవసాయ




యాంత్రీకరణ, జీరో వడ్డీకే పంట రుణాలు, పంటల బీమా పథకాలను అమలు చేయలేదు. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారం లోకి వస్తే వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమ ల్లోకి తీసుకవస్తామని ప్రకటించింది. ఆ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం రూ.24 కోట్ల 90 లక్షల సబ్సిడీ నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు రూ. 58.84 లక్షలు కేటాయించారు.

### నెలాఖరులోగా దరఖాస్తుల స్వీకరణ

ఈ నెలాఖరులోగా మహిళా రైతుల నుంచి దర ఖాస్తులు స్వీకరించనున్నారు. ఆయా మండలాలకు చేసిన కేటాయింపులను అనుసరించి లక్ష రూపాయల లోపు యూనిట్ ఉంటే మండల వ్యవసాయ శాఖ అధికారి కన్వీనర్‌గా ఉన్న కమిటీ, లక్షకు మించితే కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. పవర్ స్ప్రేయర్లు, డ్రోన్లు, రోటోవేటర్లు, సీడ్‌కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, కల్టివేటర్లు, ప్లవ్, కేజ్‌వీల్స్, రోటో ఫడ్లర్లు, బండ్ ఫార్మర్ యూనిట్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, మొక్కజొన్న వొలిచే షెల్లర్లు, తదితర యంత్రాలు, పనిముట్లను అందజేయ నున్నారు. ఎనిమిదేళ్ల తర్వాత వ్యవసాయ యాంత్రీకర ణకు ప్రభుత్వం సబ్సిడీ నిధులు కేటాయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేటీఆర్ కాన్వాయ్‌లో అపశ్రుతి



కరీంనగర్, మార్చి 23: కరీంనగర పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్ పద్మజా కాలు విరిగింది. దీంతో పార్టీ శ్రేణులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరా తీశారు. మహిళా కానిస్టేబుల్ పద్మజకు వెంటనే వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనకబాటు చెందిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఉచిత పథకాల పేరుతో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా హామీలకు రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు.ఆ క్రమంలో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులోభాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని ఆయన నిర్ణయించారు. ఆ క్రమంలో ఇప్పటికే కేటీఆర్.. సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఇక మార్చి 23వ తేదీన కరీంనగర్‌లో కేటీఆర్ పర్యటిస్తున్నారు.మరోవైపు టీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు కావోస్తుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ వేదికగా రజితోత్సవ సభ ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ అగ్రనాయకత్వం నిర్ణయించింది. ఈ సభను మార్చి 27వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించాలని భావిస్తుంది. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించడమే కాకుండా.. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తుంది. అందులోభాగంగా ఆదివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు ఆ పార్టీలోని పలువురు కీలక నేతలు కరీంనగర్ చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకుంది. కేటీఆర్ రాక సందర్భంగా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పద్మజను బీఆర్ఎస్ కార్యకర్త వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆమె కాలు విరిగింది.

## సైకో వీరంగం చిన్నారి బలి

మేడ్చల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ సైకో వీరాంగం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్నవారిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. సైకో దాడిలో గాయపడిన ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. సైకో చేసిన రాళ్ల దాడిలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి.ఈ ఘటన గ్రేటర్ హైదరాబాద్ పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన జగేశ్వర్ తన భార్య, కుమార్తె రియాకుమారి(6)తో కలిసి పోచారం మునిసిపాలిటీలో నివాసం ఉంటూ భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన హప్పహెమ్‌బ్రూమ్(30) అనే యువకుడు శుక్రవారం అక్కడే పనిలో చేరాడు. అయితే హప్ప ఉన్నట్టుండి శనివారం నాడు సైకోగా మారాడు .లేబర్ క్యాంప్‌లో ఆడుకుంటున్న చిన్నారి రియాకుమారి తలపై హప్ప బీరు సీసాతో కొట్టి పరుగు తీశాడు. ఆకస్మిక ఘటనతో చిన్నారి తల్లిదండ్రులు ఉలిక్కిపడ్డారు. తీవ్రంగా గాయపడిన చిన్నారిని వెంటనే హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతిచెందింది.పోచారంలో సూర్య హాస్పిటల్ ఎదురుగా రోడ్డుపైకి వచ్చిన సైకో వీరంగం సృష్టించాడు. పలు కార్లను ధ్వంసం చేశాడు. రోడ్డుపై నిలబడి ఎవరు వస్తే వారిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో పలువురికి గాయాలు అయ్యాయి.ఎంత ప్రయత్నించినా వినకపోవడంతో చుట్టుపక్కల జనాలు సైకోను చితకబాది అదుపులోకి తీసుకొచ్చారు. జనాలు తలో చేయి వేయడంతో స్పృహ కోల్పోయాడు సైకో. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోచారం సీఐ రాజు వర్మ ఘటనపై వివరాలు సేకరించారు. ఆ తర్వాత సైకోను తాళ్లతో బంధించారు పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైకిల్ పై కలెక్టర్ స్వారీ బస్టాండ్ ఆకస్మిక తనిఖీ

మెదక్ ప్రతినిధి, ఆంధ్రప్రభ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఉదయం సైక్లింగ్ చేస్తూ ఇరవై కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఆర్టీసి బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పరిస్థితుల పై ఆరా తీసి ఆర్టీసి బస్సులో తిరుగు ప్రయాణమై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ తన క్యాంప్ కార్యాలయం నుంచి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లారు. రామాయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి బస్టాండ్ లో శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు.

## భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

**-నేడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కిన రోజు**

**-1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం**

**-ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు**

**-వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ**

స్వాతంత్ర్య సమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన సంగతి తెలిసిందే. వారు ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా వారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. భారత జాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు అని చంద్రబాబు కొనియాడారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి నివాళి అర్పిద్దామని చెప్పారు.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ప్రధాని మోదీ కూడా నివాళి అర్పించారు. వీరి పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుందని చెప్పారు. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడారని అన్నారు. ఈ త్యాగమూర్తులను ఈరోజు దేశం స్మరించుకుంటోందని చెప్పారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురినీ బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. బ్రిటీష్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలు చూపుతూ ఈ ముగ్గురినీ ఉరి తాశారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసింది. వీరి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు.

## పోరాటయోధుల ఆత్మీయ కలయిక..

విజయవాడ : ఒకరు తన సామాజిక వర్గం రిజర్వేషన్ల కోసం దశాబ్దాలు తరబడి పోరాటం చేస్తుంటే మరొకరు రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల కన్నీటిని తుడిచేందుకు ఆరోపణలు, అపవాదులు, కేసులు ఎదుర్కొన్న వ్యక్తి. ఇద్దరి కలలు సాకారమైన రోజున ఆత్మీయంగా కలుసుకుంటూ భావోద్వేగా పలకరింపులు చేసుకున్నారు.

ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం తో అంతులేని ఆనందంతో ఉన్న మందకృష్ణ మాదిగ, తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు లు కలుసుకున్నారు.హైదరాబాదులోని కొలికపూడి శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్ళిన మందకృష్ణ మాదిగ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపారు. ఎస్సీ వర్గీకరణ అంశం క్షూటమి ప్రభుత్వంలో న్యాయం జరగడం, అందులో కొలికపూడి శ్రీనివాసరావు తీసుకున్న చొరవ ను అభినందిస్తూ మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం జీవితాన్ని త్యాగం చేసి, దశాబ్దాలుగా పోరాటం చేయడంతో పాటు, ప్రభుత్వాలన్న సైతం ఎదిరించిన మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తుచేసిన కొలికపూడి శ్రీనివాస్ రావు మందకృష్ణ మాదిగను ప్రత్యేకంగా అభినందించారు.

# ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌కు వెళ్లే ఆశవర్కర్లను ముందస్తుగా తిరుమలాయపాలెం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్‌కు వెళు తున్న వారిని ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశవర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతోపాటు వారికి ప్రధాన డిమాండ్ అయిన రూ.18 వేల జీతాన్ని ఇస్తామని చెప్పి, ఇప్పుడు ముఖం చాటేయడం దారుణమన్నారు. చేసేదేమి లేక ఆశవర్కర్లు తమ నిరసన గళాన్ని వినిపించేందుకు హైదరాబాద్‌కు వెళుతుంటే తిరుమలాయపాలెం పోలీస్ లు ఆదివారం వారిని ముందస్తుగా అరెస్టు అరెస్టు చేశారని ఆరోపించారు. సమస్యలు నెరవేరే వరకూ తమ ఉద్యమం ఆగదన్నారు. అరస్టైయిన వారిలో తేట్టెలపాడు గ్రామానికి చెందిన ఆశ వర్కర్ చిన్నారి, సుబ్లేడ్ గ్రామానికి చెందిన ఆశ కార్యకర్తలు కూరపాటి లత, దోమల్ల సత్యవతి తదితరులు ఉన్నారు

## సిపిఎం సీనియర్ నాయకులు బౌతికయానికి నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

సిపిఎం సీనియర్ నాయకులు కొర్ల ముత్తయ్య (80) సంవత్సరాలు శనివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందడం తో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రముఖ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సిపిఎం మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ పప్పుల ప్రసాద్ నాగటి సురేష్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి మాజీ కార్యదర్శి పప్పుల ఉపేందర్ దొండేటి నిర్మలరావు కెవిపిఎస్ నాయకులు రావిండ్ల సుందరయ్య పిడతల రంగయ్య కామల్ల వీరభద్రం కొర్ల ముత్తయ్య బౌతిక అన్ని సందర్శించి భౌతికయానిపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు

## నేడు పటాన్చెరులో ఇఫ్తార్ విందు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



**అక్షర విజేత పటాన్చెరువు**

ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ మాసం పరిష్కరించుకొని సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గత 25 సంవత్సరాలుగా. ప్రతి ఏటా ముస్లిం సహోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి పటాన్చెరు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పంచాంగంఆవి నిష్కరణ



**అక్షర విజేత పెబ్బేరు**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం పంచాంగం ఆవిష్కరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండ సురేఖ ఆధ్వర్యంలో విశ్వనామ సంవత్సరం పంచాంగం ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోఐ ఏ ఎస్ శైలజ రామనయ్యర్ దేవాదాయ శాఖ కమిషనర్ శశిధగారు మరియు కృష్ణవేణి మేడం డి సి రామకృష్ణ మరియు దేవాదాయ శాఖ సిబ్బంది డి డి ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ మరియు ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు సలహాదారులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

# రాజ్యాంగాన్ని అణగదొక్కుతున్న బీజేపీ..





**-మహనీయులను అవమానిస్తున్న కేంద్రప్రభుత్వం..**
**-రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి..**
**-గ్రామ గ్రామాన సంవిధాన్ ర్యాలీలు..**
**-నీలం మధు ముదిరాజ్..**
**-సంగారెడ్డిలో జై బాపు - జై భీమ్**
**- జై సంవిధాన్ సమావేశం...**

**అక్షర విజేత పటాన్చెరువు**

స్వాతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవర్తిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కుందన్ బాంక్వెట్ హాల్ లో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి,ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీ తో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం, ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశ్యంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు, కావున గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలి అని సమావేశంలో పిలుపునిచ్చారు, ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బిజెపి పార్టీ చేస్తున్న అరాచక పాలనను రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# టి యు సి ఐ ఖమ్మం జిల్లా ప్రధమ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం





**అక్షర విజేత వైరా :**

ఆదివారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కె మోహన్ రావు, అధ్యక్షులుగా ఊ రుకొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 2025 ఏప్రిల్ 13వ తేదీన వైరాలో ఆడెపు రామారావు నగర్ (కామిశెట్టి కళ్యాణమండపం )లో జిల్లావ్యాప్తంగా ఎన్నికైన ప్రతినిధులు 300 మందితో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను నిర్వహిస్తున్నామని టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న, జి రామయ్య తెలిపారు. ఆదివారం వైరాలో విక్రమ్ భవనంలో టియుసి జిల్లా ప్రథమ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకలకకుంట్ల రవి, జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష,ఎన్ జానకిరామారావు, భాస్కరాచారి, ఎన్ రాంబాబు,జాలాది తిరుపతిరావు,కె అర్జునరావు, ఎస్ కె లాల్ మియా, డి శ్రీనివాసరావు, ఏ శరత్,కె శ్రీనివాస్, గోకినేపల్లి లలిత, మలీదు నాగేశ్వరరావు, యోగానందం, గోసుపుల్లయ్య సహాయ కార్యదర్శులుగా ఆవుల అశోక్, రాయల పావెల్, ఆవుల వెంకటేశ్వర్లు, ఏ శరత్,పి రామదాసు, పేరబోయిన వెంకన్న, ఎన్ వి రాకేష్, వి వెంకటేష్,ఆవుల మంగతాయి,గడ్డం లక్ష్మణ్,ఎల్లన్న నగర్ ఉపసర్పంచ్ గోగుల సోములు, ప్రధాన కార్యదర్శిగా జి రామయ్య, కోశాధికారిగా ఎలదండి బాబు తో పాటు బి ప్రతాపు పాశం అప్పారావు, వడ్డే సత్యం చింతల వెంకటేశ్వర్లు,ఎస్కే జానీ కొల్లి నాగేశ్వరావు, తాళ్ల శ్రీను, మేస్త్రి శ్రీను, తుడుము అనపనసు మోదుగులాలమ్మ లీల, రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్, గండికోట రమేష్ గండికోట బాబు, గండికోట నాగేంద్ర,వరి కూటి మరియమ్మ,త డక మల్ల జ్యోతి, తారకమ్మ, కంకణాల పెద్ద వెంకటి మేడికొండలు,ను నావతు శ్రీను, బెజవాడ రాము, గగుల్లోతు రాంబాబు రాచబంటి రామారావు, ముత్తన బోయిన లెనిన్, గండికోట రమేష్, మరో100 మందితో ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ కే మోహన్ రావు అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రథమ సభలో వైరా పట్టణంలో నిర్వహించుకోవడానికి ముందుగా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసుకొని మహాసభలను విజయవంతంగా నిర్వహించుకోవాలని అందుకు వైరా పట్టణ ప్రముఖుల నైతిక మద్దతు ఉంటుందని వారు తెలిపారు. మహాసభల విజయవంతానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని వారు అన్నారు. టి యు సి ఐ కార్మిక వర్గ హక్కుల రక్షణ కోసం చారిత్రాత్మకమైన ఉద్యమాలు నిర్వహించిందని, నిత్యం కార్మికులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న సంఘం అని వారన్నారు. వైరా పట్టణ ప్రజలు ప్రజాసామికవాదులు కార్మికులు మేధావులు వ్యాపార వాణిజ్య విద్యా వైద్య రంగాలను నెరవేస్తున్న ప్రముఖులు హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కార్మికులకు చెల్లించటం లేదని, పెట్టుబడిదారీ కార్పొరేట్ వర్గాలకు ప్రభుత్వ రంగాలను తెగ నమ్ముతున్నారని ఫలితంగా, కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కార్మికులు పెద్ద ఎత్తున చేరుతున్నారని, వారికి ఎలాంటి జీవించే హక్కులు లేవని, చట్టబద్ధమైన హక్కులకు కూడా వారు నోచుకోకుండా ఉంటున్నారని, వారితో కట్టు బానిసలుగా పనిచేసుకొని వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాలకు వత్తాసు పలుకుతున్నాయని వారు విమర్శించారు. ఆశ అంగన్ వాడి మిడ్ డే మీల్స్, విద్య, వైద్యం, మునిసిపల్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్, హమాలి, మార్బుల్స్, భవన కార్మికులు, షాపింగ్ మా ల్స్,వాల్ మార్ట్ లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు లభించకపోవడం పాలకవర్గాల తప్పుడు విధానాలని విమర్శించారు. కనుక ఏప్రిల్ 13వ తేదీన వైరాల జరిగే టి యు సి ఐ మహాసభలకు వైరా పట్టణ, నియోజకవర్గ ప్రజలు వ్యాపార వర్గాలు, కార్మికులు మేధావులు ఆర్థిక సహకారం అందించి విజయవంతానికి తోడ్పడాలని వారు కోరారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య, వైరా వైరా ఏరియా అధ్యక్షులు బండారు భద్రయ్య, కుదురుపాక దర్గయ్య,యాకుబ్, లింగారెడ్డి,పి వై ఎల్ బద్రి, గంటా బాలరాజ్, జాలాది తిరపయ్య, పి ఓ డబ్ల్యూ ఎ లదండి సుభద్ర,పి వై ఎల్ కె అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు, ఊరుకొండ శ్రీనివాస్, టీ యు సి ఐ మహాసభల అధ్యక్షుడు, జి రామయ్య, ప్రధాన కార్యదర్శి టియుసిఐ మహాసభల ఆహ్వాన సంఘం కమిటీ, ఎలదండి బాబు కోశాధికారి.

# "తెలుగు "లిపి "సరళత "ఒత్తులు లేని తెలుగు అనే అంశంపై అవగాహన సదస్సు

**అక్షర విజేత ఖమ్మం :**



తెలుగు భాష అందమైనది. తెలుగు భాష అద్భుతమైన జీవద్భాష. విద్యార్థులు, ఉపాధ్యాయులు సరళంగా ఒత్తులు లేకుండా, ఒత్తిడి లేకుండా రాయటానికి, చదవడానికి ఆస్కారం ఉన్న భాష తెలుగు భాష అని ప్రముఖ భాషా పరిశోధకులు చంద్రగిరి వెంకటేశ్వర్లు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ %ఽ% పీజీ కళాశాలలో బుధవారం తెలుగు శాఖ అధ్యర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా ఏ. జె రామారావు అధ్యక్షతన తెలుగు లిపి సరళత ఒత్తులు లేని తెలుగు అనే అంశంపై విస్తృతోపన్యాసం నిర్వహించటం జరిగింది. దీనిలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు భాషా శాస్త్రం పై అవగాహన కల్పించారు. భాషలోలిపిమారుతున్న క్రమంలో అంతర్గతంగా ఒత్తులు వల్లనే భాష కష్టతరంగా మారుతున్నదని తెలియజేశారు. ఒత్తులకు స్థానలోపం కారణంగానే భాషకు సంక్లిష్టత ఏర్పడుతుందని వివరించారు. ఈ భాష యొక్క మాధుర్యాన్ని భాషా శాస్త్ర గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత భావిభారత పౌరులైన విద్యార్థులపై ఉందని వారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధిపతి డాక్టర్ చేకూరి రమేష్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. జె రామారావు , ఆంగ్ల విభాగ అధిపతి వేముల రామారావు , కళాశాల సీనియర్ అధ్యాపకులు డా బొంద్యాలు , శ్యామలదేవి, పేరెల్లి శ్రీను, డా. రామారావు, డా. వెంకన్న, అశోక్,రాజేష్,సునంద,సూర్యలక్ష్మి,సింధు, డా గాయత్రి కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



# దేశ ఉజ్వల భవిష్యత్తు కు జై బాపు,జై భీం, జై సంవిధాన్








**-రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్య**

**-జై బాపు, జై భీం, జై సంవిధాన్ సన్నాహాక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు.**

అక్షర విజేత ఖమ్మం:

మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించ నైనది, ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మాల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమాయి, మాజీ ఎమ్మెల్సీ లు ,బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశం నేడు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటుందని పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలించాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన స్వేచ్ఛ, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి ప్రభుత్వ తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను హరిస్తూ కట్టుబొట్టు, తిండి, పూజపై ఆంక్షలు విదిస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని స్పష్టం చేశారు. మనకు అహింస, శాంతి, సిద్ధాంతాలను అలవరించిన మహాత్ముని స్మరించుకుంటూ, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని ,బిజెపి తీరును పెద్దయెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ,ప్రతిగడపకు వెళ్లాలని దిశా నిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం,జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు ప్రతాప్ రెడ్డి, వడ్డే నారాయణరావు, బ్లాక్ ,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దిరిసాల చిన్న వేంకటేశ్వరరావు,యర్రం బాల గంగాధర్ తిలక్,కందుల వీరబాబు, కళ్లెం వెంకటరెడ్డి, మట్టే గురవయ్య,కొమ్మినేని రమేష్, గాలి దుర్గారావు,సూరంశెట్టి కిషోర్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్,మాలోత్ మంగిలాల్ నాయక్, తలారి చంద్రప్రకాష్ , కాసర చంద్రశేఖర్ రెడ్డి,కాపా సుధాకర్, ఎదునూరి సీతారాములు,గాదే చెన్నారావు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు ,మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లతో సమావేశాన్ని నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షర విజేత /పరకాల ప్రతినిధి

పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మజీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం లతో రంజాన్ పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందు పై సమీక్షించారు.రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ముస్లింలు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారులి.

## ఆసత్య ప్రచారాలు నమ్మోద్దు

**-ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు**

అక్షర విజేత ఖమ్మం:



ఐ ఎన్ టి యు సి ఆటో కార్మికులను తప్పు దోవ పట్టించడానికి ,కొంత మంది లు ప్రయత్నిస్తున్నారు గత సంవత్సరం లోనే ఇటువంటి వారిని గుర్తించి జిల్లా ఐ ఎన్ టి యు సినుండి సస్పెండ్ చేయడం జరిగింది జిల్లా ఐ ఎన్ టి యు సి కి ఆథరైజ్డ్ లెటర్ కానీ సమాచారం కానీ లేకుండా స్టేట్ యూనియన్ ఇలాంటి వారిని తెలియక నియమించడం బాధకరం%ొ%.. కావున ఆటో యూనియన్ వ్యవహారాల విషయం ఉంటే ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడి దృష్టికి కానీ స్టేట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడి దృష్టికి కానీ తీసుకెళ్లాలని మనవి.కొత్త సీతారాములు ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.





**-25 సంవత్సరాల తరువాత అందరూ ఒకచోట కలవడం పట్ల హర్షం.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎన్ ఆర్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దాదాపు 25 సంవత్సరాల తరువాత అందరూ ఒకచోట ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడంతో విద్యార్థులందరూ అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ముందుగా వచ్చిన ఉపాధ్యాయులతో జ్యోతి ప్రజలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. విద్యార్థులందరూ ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. విద్యార్థులకు కూడా జ్ఞాపకలను అందజేసించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పొగాకు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1949లో ప్రారంభించారని నేను అదే పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలకు ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించి ప్రధానోపాధ్యాయుడిగా కూడా పనిచేయడం జరిగింది. రాష్ట్రంలో ఉత్తమమైన పాఠశాలలగా మన పాఠశాల నిలవడం చాలా ఆనందంగా ఉందని మన పాఠశాల రాష్ట్రంలో డిజిటల్ తరగతులు, రోబోటిక్ లాప్స్ ఏర్పాటు చేసిన మొదటి పాఠశాలగా మన పాఠశాల నిలిచింది అనుకున్నారు. ప్రస్తుతం కూడా 550 యొక్క మంది పిల్లలు ఉన్నారని గవర్నమెంట్ పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డు పెట్టడం మనం చాలా అరుదుగా చూస్తామని అన్నారు. ఇనోవేటివ్ కార్యక్రమాల్లో భాగంగా ఆకుకూరలు పండించడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు నిజమైన ఆస్తి విద్యార్థులేనని తన విద్యార్థులు ప్రయోజకుడు అయినప్పుడే సంతోషం ఉంటుందని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పు జంగయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, స్వరూప రాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క పై మాట్లాడిన మాటలు సరైనవి కాదు.



**-మంత్రి సీతక్క పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.**

**-ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాసిందేవిపేట మాజీ సర్పంచ్ అహ్మద్ పాషా మహమ్మద్.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు: అసెంబ్లీ సమావేశాలు జరుగుతు న్నప్పుడు హుజూరాబాద్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క పై చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి సీతక్క కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఆడవాళ్ళను అడ్డు పెట్టుకొని చిల్లర రాజకీయాలు చేసి గెలిచిన నువ్వు, నిత్యం జనాల్లో ఉండే సీతక్క ని విమర్శించే అర్హత నికు ఏ మాత్రం లేదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి నీకంటే మహా మహులే సీతక్కకు ఎదురు నిలువలేక పోయారు నువ్వు ఎంత.. కొంచం ఒళ్లు అదుపులో ఉంచుకోవడం మంచిదనీ కౌశిక్ రెడ్డికి హితువు పలికారు. ఇంకోకసారి మంత్రి సీతక్కను మర్యద లేకుండ మాట్లాడితే నీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## అసలే ఇల్లు స్థలం లేని పేద వాళ్ళకి ఇల్లు, స్థలం కేటాయించాలి.

**-తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మకంటి రమేష్ వర్మ.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



ములుగు: అసలే ఇల్లు, స్థలం లేని వాళ్ళకి ఇల్లు, స్థలం కేటాయించాలని ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కిరాయి ఇళ్లలో నివాస ముంటున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ ప్రభుత్వాన్ని కోరారు. ఉండడానికి ఇల్లు లేక గత కొన్నేళ్ల నుండి ములుగు జిల్లా కేంద్రంలో కిరాయి ఇండ్లలో నివాసముంటున్న కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు. మంత్రివర్యులు సీతక్క చొరవ తీసుకొని వారి గురించి ఆలోచన చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. ములుగు శివారులో ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు ఒక్క గుంట కేటాయించి, వారికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని రమేష్ వర్మ డిమాండ్ చేశారు.

## తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు సన్మానం

**-ఘనంగా సన్మానించిన మెపా గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను మెపా గౌరవ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, మెపా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగుల మొగిలి ముదిరాజ్, బీస రమేష్ ముదిరాజ్ ల సారధ్యంలో శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ,ముదిరాజులను ఎన్నికల హామీ ప్రకారం,బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ లకి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి, కార్పొరేషన్ నుండి ముదిరాజ్ లందరికి పూర్తి సహాయ, సహకారాలు అందించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను కోరారు.మెపా రాష్ట్ర అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్ మాట్లాడుతూ, అనేకమంది మత్స్య కారులు చెరువులలో చేపలు పట్టడానికి వెళ్ళినపుడు ఆకస్మాత్తుగా మరణించిన వారికి ఇన్సూరెన్స్ రూపంలో గానీ, మరే రూపంలో కానీ ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజులకు రాష్ట్రస్థాయి లో, జిల్లా,మండల స్థాయిలో ప్రత్యేక భవనాలు నిర్మించి, ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్ మాట్లాడుతూ, 60 సంవత్సరాలు నిండిన ప్రతీ మత్స్య కారుడికి పెన్షన్ విధానం అమలు చెయ్యాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజులకు సముచిత స్థానం ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భయ్య అశోక్ ముదిరాజ్, మల్లిక్ ఎం వి కె ముదిరాజ్,పోతిరెడ్డి సత్తయ్య ముదిరాజ్, బుర్రి సంపత్ ముదిరాజ్, పోలు పరమేశ్వర్ ముదిరాజ్, గూళ్ల వెంకన్న ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్,హన్మకొండ జిల్లా ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ ముదిరాజ్,మలుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, హైకోర్టు అడ్వకేట్ వినోద్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ మండల సమ్మయ్య ముదిరాజ్, గూళ్ల రవికిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమిషాల వ్యవధిలోనే బైక్ ను పట్టుకున్న పోలీసులు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి



కాగజ్ నగర్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని రవితేజ కిరాణా దుకాణం ముందు నిలిపిన ద్విచక్ర వాహనాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తీసుకుని పోవడం జరిగింది. దీంతో బాధితుడు కాగజ్ నగర్ టౌన్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. టౌన్ సీఐ పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు క్రైమ్ పార్టీ, కిరణ్ వెంటనే రంగంలోకి దిగి నిమిషాల వ్యవధిలోనే ద్విచక్ర వాహనాన్ని పట్టుకుని బాధితునికి అప్పగించారు. పోలీసులకు బాదితుడు ధన్యవాదములు తెలిపారు.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ గ్రామీణ మండలంలోని విలేజ్ నంబర్-2, 12, ట్రాక్టర్ షేడ్డు గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీశ్ బాబు పర్యటించారు. శనివారం కురిసిన భారీ వడగళ్ల వాన వల్ల రైతులు తమ పంట పొలాల్లో పండించిన పరవాల్, మామిడి తోటలు, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 'బోరిగాంలోని సమస్యలు పరిష్కరించండి'



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ దండే విఠల్ ను బోరిగాం గ్రామస్థులు కాగజ్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. కాగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నాయకులు రాజన్న, బాపురావు, రాజు, షేక్ తాజ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12న వీర హనుమాన్ శోభాయాత్ర



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ పట్టణంలోని వీర హనుమాన్ ఆలయ ఆవరణలో హనుమాన్ శోభాయాత్ర గోడప్రతులను భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షుడు శివగౌడ్ మాట్లడుతూ.. ఏప్రిల్ 12న కాగజ్ నగర్ లో శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఎన్ ఈ పి2020 యు జి సి ముసాయిదా 2025లను రద్దుకై పోరాడుదాం

## -పిడిఎస్యు మరియు పివైఎల్



**అక్షర విజేత ఖమ్మం:**

ఈరోజు పిడిఎసు యు/ పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని కాలువ వద్ద పరిధిలో ఉన్న. ఎస్ టి బాలికలు భగత్ సింగ్ కు కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది..ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు 23నుండి 30 వరకు నిర్వహించడం జరిగింది ఈ సభలను జయప్రదం చేయాలని వారు అన్నారు భగత్ సింగ్ అనే పేరు గుర్తొస్తేనే దేశ ప్రజలందరూ హృదయాలు చైతన్యంతో ఉత్తేజమవుతాయి ప్రజల భావాలు కలిగిన విద్యార్థులు యువతి యువకులు భగత్ సింగ్ గురించి మాట్లాడుకుంటేనే తెలియకుండా పిడికిళ్లు బిగుసుకుంటాయి ఊరుకోయేలా ఉయ్యాలోగా అమరవీరుల గుర్తొచ్చి మన రక్తం ఉరకలు వేస్తుంది భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభక్తి తాగునీరు మన ముందు భగత్ సింగ్ తో సహా తన ప్రాణ మిత్రులైన రాజ్ గురు సుఖ్‌దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం హత్యచేసి నేటికీ 94 సంవత్సరాలు పూర్తి అయిన కూడా వారి సాహసము, వారి శాస మరువలేని వారి స్ఫూర్తితో విద్యార్థి యువకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఎన్ ఈ పి 2020 యూజీసీ 2025 లను వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని వారువిద్యార్థి యువతకు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో పిడిఎసు నాయకులు గాంధీ అనుష మానస కళ్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలం లోపు రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి





## -ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:**

వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ- ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడా మేలుకో అవగాహనే అసలైన అస్త్రం

## - ప్రజల న్యాయం కోసం తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం అండగా ఉంటుంది

## -జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్

**అక్షరవిజేత మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాలో కేంద్రంలో తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం వినియోగదారుల అవగాహన సదస్సు ఆదివారం పానని హైస్కూల్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...వినియోగదారుని పై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల వినియోగదారుడు అప్రమతంగా ఉండాలని,ఏ విధమైన మోసం జరిగినా వారికి తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం అండగా ఉండి వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతామని,వినియోగదారుడు ఏ వస్తు కొన్న తప్పనిసరిగా దానికి సంబంధించిన రసీదు తీసుకోవాల్సిందిగా తెలిపారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువునైనా విక్రయించినచో వాటికి సంబంధించిన వివరాలను కన్జ్యూమర్ ఫోరం దృష్టికి తీసుకురావాలని



తెలియజేశారు.వినియోగదారుల అవగాహన సదస్సు ప్రతి మండలలోను,గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం జిల్లా టీమ్ కృష్ణయ్య,మంగు నాయక్,అమృత,వెంకన్న, రాజ్ కుమార్,ఉప్పలయ్య,కృష్ణమూర్తిలింగయ్య,మల్లేష్ రమేష్ ఈరు,యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





## -నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సామల మోహన్ రావు, కార్యదర్శిగా ఎన్ చంద్రమౌళి.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు పరపతి సంఘం 26వ వార్షిక సర్వసభ్య సమావేశం లక్నవరం లో అధ్యక్షుడు సామల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించ బడినది. ఈ సందర్భంగా సామల మోహన్ రావు మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా ములుగు సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగనది. దీనికి ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్ చంద్రమౌళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్ రావు కార్యదర్శిగా ఎన్ చంద్రమౌళి కోశాధికారిగా ఆడెపు రాజు ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్, సబ్బాని రవీందర్ సహకోశాధికారిగా కొండ యుగంధర్ డైరెక్టర్లా ఈర్సవడ్ల రాజమౌళి, అంకం సాంబయ్య, ఇంజపూరి వెంకట్,మామిడాల కోటయ్య,బంక మార్కండేయ గౌరవ సలహాదారులుగా కొండి సదానందం చేరాల రాజలింగం, గుర్రపు శ్రీధర్, ఇంజపూరి నరసింహారావు ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా కందగట్ల సారయ్య ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే మార్త రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించినారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామల మోహన్ రావు మాట్లాడుతూ, సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు పద్మశాలి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రామంజపురంలో ఏరుకల నాంచారమ్మ తొమ్మిదవ జాతర ఘనంగా జరుపుకోవాలి.

## -తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలంలోని, రామంజపురం గ్రామపంచాయతీ పరిధిలో గల పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపు కోవాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. ఆదివారం వెంకటాపుర్ మండలంలోని, రామంజపురం గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివలింగాలను పరిశీలించారు. అనంతరం నాంచారమ్మ దేవాలయంలో పూజ నిర్వహించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ, 800 సంవత్సరాల క్రితం నాంచారమ్మ పంచకూట ఆలయాన్ని రామంజపూర్ గ్రామ పరిధిలో పొలాల మధ్య గుడిని నిర్మించారు. ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు, రైతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటు న్నామని అన్నారు. ఇప్పుడు ఆ గుడి అక్కడ నుండి తీసేసి శిల్పాలను ఎక్కడికక్కడ పడేశారని వెంటనే ఆశిల్పాల ను తీసుకువచ్చి వెంటనే గుడిని నిర్మించి, గుడి చుట్టూ కాంపౌండ్ వాల్, శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మా కుల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంతంలో ఎరుకల కులస్తులు అంగరంగ వైభవంగా 8 సంవత్సరాల నుండి జాతర నిర్వహిస్తు న్నామని అన్నారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, కేతిరి రాజశేఖర్ , ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్, అంగిడి ప్రశాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మానుపాటి రమేష్ , పాలకుర్తి శ్రీనివాస్ ,ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, కరీంనగర్ జిల్లా కూతాటి శ్రీనివాస్, మానుపాటి మల్లేష్, మంచిర్యాల జిల్లా దుగ్యాల బాబు, లోకిని రవి, చిట్యాల దుగ్యాల రమేష్, ప్రభాకర్ పాలకుర్తి పోషయ్య, రేగొండ మల్లయ్య తదితరులు ఉన్నారు.

